# ఇదీ లోకం

యం. గిరిజా కుమారి



'వినోద్ నా చిన్న హెల్ప్ చేసిపెట్టాలి' అతని ఎదురుగా సోఫాలో కూర్చుంటూ అంది వందన.

'ఏమిటి'

'బేంక్‌కెళ్ళి ఈ చెక్కు మార్చుకు రావాలి.'

'హోస్ అంతేకదా, ఎంతలోకి' ఆమె అందించిన చెక్కు అందుకొని చూసి, 'వెయ్యి రూపాయలా!' చెక్కునోక్షణం మళ్ళీ పరికించి 'నీకిప్పుడు వెయ్యి రూపాయలెందుకు కావలసి వచ్చింది.' కుతూహలంగా చూస్తూ అన్నాడు.

'నీవు మగాడివి. పైగా ఎప్పుడూ ఇక్కడే వుండేవాడివయ్యె. కాబట్టి నీకీ బొంబే అతి సామాన్యంగా వుండొచ్చు. కాని నాకయితే, ఇక్కడ బజార్లో వెళుతుంటే, కనిపించిన ప్రతీదీ కొనాలనిపిస్తుంది తెలుసా. ముఖ్యంగా చీరలు, హేండ్ బేగ్స్, ఆపైన చెప్పులు, ఫేన్సీ వస్తువులు.'

'అయితే ఇంకేం, బొంబేని, హైడ్రా జేడ్‌కి తరలించుకెళతావన్న మాట.' చిరుగా నవ్వాడు.

'మీ మొగాళ్ళంతా ఇంతే, పదిరూపాయలకే ప్రపంచమంతా వస్తుందనుకుంటారు. నాన్నా అంతే వెయ్యెందుకమ్మా ఐదువందలు చాలదా అన్నారు. నేనే పేచీ పెట్టి వెయ్యి రూపాయలకి చెక్కు రాయించుకొచ్చాను వచ్చేప్పుడు.'

'నాపేరు మీదే వ్రాయించావే.'

'అవును నాకెటూ బేంక్‌కెళ్ళి చెక్కు మార్చుకునే వోపిక లేదని ముందే తెలుసు. అందుకే నీ పేరుమీద వ్రాయించాను.'

'అయితే రేపు షాపింగన్నమాట.'

'అవును నీకు రేపుకూడా శలవుందిగా. నీవు పెందరాళే డబ్బుతీసుకొని వచ్చావంటే, భోంచేసి మరీ వీధిన పడదాం. అప్పుడే సాయంత్రానికో, తిరిగా, యింటికి చేరుకోవచ్చు. సరేనా.'

'ఆల్ రైట్' హుషారుగా అన్నాడు.

'అంకుల్, రేపు కారు మనకిస్తానని ప్రామిస్ చేసారు. రేపు షాపింగ్ పూర్తయిందంటే, ఎల్లుండి మూటా ముల్లె సర్దుకొని బండెక్కాలి.'

'అప్పుడే.'

'అప్పుడే ఏమిటి వచ్చి పదిరోజులయింది తెలుసా. పాపం కష్టపడి చూడదగ్గ ప్లేసెస్ అన్నీ చూపించావ్.'

'అంతేకదా. చిన్ననాటి స్నేహితురాలివి. రాక రాక మా ఊరొచ్చావ్. ఈ బీదవాడిని గుర్తుంచుకొని, వెతుక్కుంటూ వచ్చి పలకరించావ్...'

'చాలుగాని, చెక్కు జేబులో పెట్టుకో. మీ బొంబేలో దొంగలు జాస్తంట జాగ్రత్త' యదాలాపంగా అంది.

'ఆ...నేను ఆరేళ్ళబట్టి ఇక్కడే వుంటున్న వాడినయ్యె, నాకేమిటి. సరే, రేపు పదిన్నర, పదకొండు ప్రాంతాల్లో వస్తాను. రెడీగా వుండు. గుడ్‌నైట్.'

ఆమెదగ్గర శలవు తీసుకొని తనరూమ్‌కెళుతూ, తనిక్కడికి వచ్చిన ఈ ఐదు సంవత్సరాలలో, కష్టపడి వెయ్యిన్నర రూపాయలు కూడబెడితే, వందన రేపొక్క రోజులోనే వెయ్యిరూపాయలు ఖర్చు పెట్టబోతుంది, ఇద్దరి మధ్యా అంత అంతర్యమున్నా తామిద్దరం స్నేహితులవటం తనదృష్టం—సంతోషంతో పొంగిపోతూ అనుకున్నాడు.

* * *

'టికెట్ సార్.' కండెక్టర్ టికెట్టు అడిగేసరికి జేబులో వెయ్యి పెట్టుకున్న వినోద్ బలమైన షాక్ తగిలినట్లు చటుక్కున చెయ్యి బైటకి లాగి త్వరగా లేచి నిలబడి, రెండు చేతులూ, రెండు జేబుల్లో పెట్టుకొని వెతికాడు.

'మీ బొంబేలో దొంగలు జాస్తంట జాగ్రత్త.' వెంటనే వందన మాటలు అతని చెవుల్లో రింగురింగుమని, ముఖం తెల్లగా పాలిపోయింది. కాళ్ళూ చేతులూ చచ్చుబడ సాగాయ్. వళ్ళంతా చెమటలు పట్టింది తల తిరగ నారంభించి, వెన్నులో నుంచి విపరీతమైన వణుకు పుట్టుకు రాగా, నిలవలేక, స్పృహ తప్పుతున్న వాడిలా సీటులో కూలబడ్డాడు.

'పర్సు పోయిందా.'

'అరే పర్సుపోయిందా. ఎంత డబ్బుంది.'

'ఎక్కేప్పుడుందా.'

వంటి ప్రశ్నలు చాలా హిందీలో వినబడుతున్నాయ్‌గాని, అతనికి ఒక్కటీ వినపడటం లేదు. పిచ్చివాడిలా, నోటి మాటరాక, అందర్నీ కళ్ళప్పగించి చూస్తుండి పోయాడు.

'వినోద్ జియ్యా పీసర్సా పోయిందా.' అతన్ని తెలిసున్న బిపిన్‌గుప్తా ముందుకొస్తూ అన్నాడు.

కొద్దిగా తేరుకుంటున్న వినోద్ మెల్లగా బుర్ర వూపాడు. అతను బస్సులో ఎక్కేప్పుడు పర్సుందని తెలుసుకొని, బస్సులో అనుమానాస్పదంగా వున్నవాళ్ళందర్నీ, బిపిన్ వెతికాడు. కాని ఏవీ లాభం లేకపోయింది. వినోద్‌కి కూడా తనే టికెట్ కొని, తరవాత స్టేజ్‌లో వినోద్ వద్దు లాభం లేదంటున్నా పోలీస్‌రిపోర్ట్ ఇప్పించి అనంతరం, హోటల్‌కి లాక్కెళ్ళాడు. రెండు కప్పుల వేడివేడి కాఫీ తాగాక కాని, వినోద్ బుర్ర పనిచెయ్య నారంభించలేదు.

ఒక అరగంట గడిచాక మళ్ళీ మామూలు మనిషయిన వినోద్, బిపిన్ గుప్తాకి కృతజ్ఞతలు చెప్పుకొని, అతని దగ్గర శలవు తీసుకొని, ఎక్కడికో ఏవిటో తెలియకుండా ముక్కుసూటిగా చాలా దూరం వెళ్ళి, చివరికో పార్కులో చల్లని నీడన కూలబడ్డాడు

'ఇప్పుడేవి చెయ్యాలి.' అనే ప్రశ్న అతని మెదడులో విలయతాండవ మాడసాగింది.

అన్నీ వందరూపాయల నోట్లే పర్సులో పెట్టుకున్నాడు తను. పోతయ్యేమోనని ఎంతో జాగ్రత్తగకూడా వున్నాడు. అయినా ఎలా పోయినయ్యో ఎంత ఆలోచించినా అంతుపట్టటం లేదు. వందన డబ్బుకోసం ఎదురుచూస్తుంటుంది. ఒకటి కాదు, రెండు కాదు వెయ్యి రూపాయలు ఎలా...ఏవి చెయ్యాలి. బాధగా జుట్టు పైకి తోసుకుంటూ అనుకున్నాడు.

'నిజం వందనకి చెప్పేస్తే. డబ్బు పోయినందుకు బాధపడుతుంది. తనాశించినవి కొనుక్కోలేక పోయినందుకు నిరుత్సాహ పడుతుంది. అంతే మరేమీ అనుకోదు. తనకి తెలుసా నిజం. కాని...కాని... బాధగా కణతలు రుద్దుకున్నాడు.

'మీ బొంబేలో దొంగలు జాస్తంట జాగ్రత్త.' వందన మాటలు అతని గుండెల్లో మారుమ్రోగాయి.

నిన్న చీర కొనుక్కోవాలన్నప్పుడు వందన వదనం, ఆనందంతో ఎలా వెలిగిందీ అతనికి గుర్తొచ్చింది. డబ్బు పోయిందని తెలిస్తే, ఆ వదనం ఎలా

వాడిపోయేదీ, అతనూహించుకున్నాడు.

'వద్దు వందన, అంతటి ఆశాభంగంతో, నీ వదనం వాడిపోవటం, నేను భరించలేను. బొంబేలో ఎన్నెన్ని కొనుక్కుందామని ఎంత ఆశగా వచ్చావో. అంత డబ్బు తెచ్చుకుని మరీ ఏదీ కొనుక్కోకుండా వట్టిచేతులతో వెళ్ళటం, నేను భరించలేను' అతని మనసు వ్యధగా మూలిగింది.

'అయినా నీవు ముందే జాగ్రత్తని హెచ్చరించినా, ఇప్పుడు డబ్బు పోయిందని ఏ మొఖం పెట్టుకొని చెప్పగలను. భగవాన్ పేదవాళ్ళ నెందుకిలా మరింత హీనుల్ని చేస్తావ్.' ఆవేదన పొంగుతుండగా అనుకున్నాడు.

అతని దృష్టి వాచీమీద పడింది. టైమ్ పదకొండున్నర లయింది 'వెయ్యి రూపాయలు. ఏం చెయ్యాలిప్పుడు. ఒకటి కాదు. అరకాదు. ఉన్నపళంగా ఎక్కడి నుంచి తెస్తాడంత డబ్బు. బేంక్‌లో తన డబ్బుందిగా, అవును తను ఐదేళ్ళు కష్టపడి కూడబెట్టిన వెయ్యిన్నర రూపాయిలున్నయ్‌గా.' అతనికి చెప్పలేనంత ఉత్సాహం వచ్చి, చటుక్కున లేచి నిలబడ్డాడు.

'కాని తను ఉద్యోగంలో చేరింది మొదలు కూడబెట్టిన డబ్బులో వెయ్యి తీసేస్తే, తనకి మిగిలేదేమిటి. అవి చెల్లి పెళ్ళి కోసం కూడేస్తున్న డబ్బయా.' ఒక్క క్షణం అతన్ని మళ్ళీ నిరుత్సాహం, ఆవరించింది.

'ఏమైనాకాని వందనకి, తను డబ్బు పోయిందని చెప్పలేడు. ఆమె తనకోసం, కొనుక్కోవలసిన వస్తువుల లిస్టు పట్టుకొని, ఇప్పటికే, గంటపైగా ఎదురు చూస్తుండొచ్చు. అవును ఆ డబ్బు తీసి ఆమెకిచ్చెయ్యాలి. పన్నెండవుతుంది త్వరగా వెళితే. బేంక్ మూసివేయకముందే డబ్బు తీసుకోవచ్చు' త్వరగా అడుగులేస్తూ ముందుకు సాగాడు.

'హలో వినోద్, ఏవిటింత ఆలస్యం. టైమ్ ఒంటిగంట అయింది తెలుసా.' కాచుకు కూర్చుందేమో, గేటు తియ్యగానే పరిగెత్తుకొచ్చింది వందన.

'సారీ వందన లేటయింది.' నీరసంగా అంటూ, ఆమె నవ్వించాడు. జేబులో అతని కష్టార్జితం, వెయ్యిరూపాయలున్నా, బస్సుకిచ్చుకుందుకు డబ్బులు లేక అతనెన్ని మైళ్ళు నడిచివచ్చిందీ ఆమెకు తెలియదు.

'ఏవిటలా వున్నావ్. వంట్లో బాగోలేదా.' అలసటగా కళ్ళు మూసుకొని, సోఫాలో జారగిలబడిన అతన్ని చూసి అందామె.

'ఏమీ లేదు. బైట ఎండగా వుండటం వలన, కొద్దిగ అలసటగా వుంది' కళ్ళు తెరచి ప్రయత్నపూర్వకంగా నవ్వుతూ అన్నాడు. నిజానికి కడుపు నొప్పితో తల బద్దలవుతుందా క్షణాన.

'నీకోసం చూసి, చూసి, నాకు ఆకలి మండుకు పోతుంటే నేను భోంచేసాను. నీవు చేసావా లేదా.'

'చేసాను' అప్రయత్నంగా అన్నాడు.

'కాస్త లేచి ముఖం కడుక్కొని, తల దువ్వుకో చెరిగిపోయింది.'

'బాగానే వున్నాను లెద్దూ.' అంటూ జేబులోనుంచి డబ్బు తీసి, టేబుల్ మీద పెడుతుంటే, అతని చెయ్యి వణికింది. అతని హృదయంలో, ఆవేదన ఉవ్వెత్తున పొంగింది. తన శరీరంలోని ఒక భాగం కోసి ఇస్తున్నట్లతని మనసు గిల గిల లాడుతుండగా, ఏదేకంగా బల్లమీద రెప రెపలాడుతున్న నోట్లకట్టను, చూస్తుండి పోయాడు. కాని అతనికి కనిపిస్తుంది డబ్బు కాదు. ఏ చెల్లెలి పెళ్ళికోసమైతే, ఆ డబ్బు కూడబెడుతున్నాడో ఆమె రూపు దీనంగా కనబడుతుందా నోట్లకట్టల్లో.


వందన, ఇదేమీ గమనించుకోకుండా, 'థాంక్స్' అంటూ డబ్బు తీసి, నిర్లక్ష్యంగా హేండ్‌బేగ్‌లో పడేసి, 'యిప్పుడే వస్తానుండు.' అంటూ లోనకెళ్ళి, వేడి వేడి కాఫీ తీసుకొచ్చి ఇచ్చింది. అది తాగాక వినోద్‌కి కాస్త శక్తి వచ్చింది. తనలోని వేదనని లోన అణచిపెట్టి, జేబులోనుంచి దువ్వెన తీసి, తల దువ్వుననిపించి, లేచి నిలబడ్డాడు. ఇద్దరూ వెళ్ళి కార్లో ఎక్కారు.

'ఏవిటి వినోద్, ఈ-వాళ డల్‌గా వున్నావ్. వంట్లోగాని బావోలేదా.' దారిలో మళ్ళీ అడిగింది వందన.

'అబ్బే ఏమీలేదు.' తడబడ్డాడతను.

బజారులో ఎక్కడ చూడనన్ని రంగుల్లో రక రకాల చీరలు చూసి, అన్నీ మర్చిపోయిందామె. ఒక షాపులో రెండువందల రూపాయిల బెనారస్ చీరలు, జరీపువ్వుల ఎంబ్రాయిడరీ వున్న, ఫారెన్ నైలెక్స్ చీరొకటి, ఫారెన్ జార్జెట్ చీరొకటి తీసుకుంది.

తన నెలజీతం మూడువందల రూపాయలు. అందులో ప్రతినెలా సగం యింటికి పంపిస్తాడు. మిగిలిన నూటయాభైలో ఇరవై ఐదు రూపాయలు బేంక్‌లో వేసి మిగిలిన డబ్బులు తను వాడుకుంటాడు. ఈ బొంబేవంటి మహాపట్నంలో, నూట



ఇరవై ఐదు ఏమూలకి రావు. అయినా అలాగే సర్దుకుపోతున్నాడు తను. తను కష్టపడి పదినెలలు కూడబెట్టిన డబ్బు వందన పదినిమిషాల్లో ఖర్చుపెట్టింది. నిట్టూర్పుస్తూ, ఆమె వెనకాలే మరో షాపులోకి అడుగుపెట్టాడు.

నూటముప్పయ్ పెట్టి జపాన్ జార్జెట్ చీర, కాదీ సిల్కుమీద, మైక్రాపెంట్ చీర తీసుకొని, ఆ షాపులోనుండి బయటకు వస్తుండగా, షోకేస్‌లో వున్న హేండ్ పెయింట్ ప్యూర్‌సిల్కు చీర నచ్చి డెబ్బయ్ రూపాయాలిచ్చి అదీ పేక్ చేయించింది వందన.

ఆ మధ్య రెండువందలు బాంక్‌లో నుంచి తీసి, రెండుజతలు బట్టలు కుట్టించుకుందామనుకున్నాడు తను. కాని రెండొందలంటే, ఎనిమిది నెలలు దాచుకున్న కష్టార్జితమని గుర్తుకొచ్చే సరికి మనసొప్పక ఆ ప్రయత్నం విరమించుకొని వున్నవాటితోనే గడుపుకుంటున్నాడు. అటువంటిది వందన ఆ రెండు వందల్ని, ఐదు నిమిషాల్లో ఖర్చు పెట్టేసింది. దిగులుపడి అనుసరించాడు.

మరోషాపులో బెనారస్ చీరొకటి ఎంచుకుంటుండగా ఆమెకు గుర్తు వచ్చినట్లుంది 'విన్నావ్ నా షాపింగప్పుడు, మీ చెల్లెలి కోసం చీరలేసుకుంటానంటివే' తల తిప్పి అతన్ని చూస్తూ అంది.

ఉలిక్కి పడ్డాడతను 'ఆ అనుకున్నాను గాని, ప్రొద్దున్న హడావుడిగా రావటంతో ఆ సంగతి గుర్తులేక డబ్బు తీసుకురాలేదు.' మెల్లగా గొణిగాడు.

'గొప్పేలే, నా దగ్గరున్నయ్‌గా చీర తీసుకో.'


'దాని చీరకేం తొందరొచ్చింది. నే నెప్పుడూ ఇక్కడే వుండేవాడినయ్యా. ఈ వారం కాకపోతే రేపు కొంటాను. ఇంతకి నీ చీర ఎంచుకోవటం అయిందా' అదే షాపులో నూటకూడా మార్చుతూ అన్నాడు.

'ఆ ఈచీరచూడు బావుందా' ఒకచీర అందిస్తూ అంది.

చీర పరికిస్తున్నట్లు అటూ ఇటూ చూసి మెల్లగా ధరేంతో చూశాడు. మూడువందల డెబ్బయ్ ఐదు. 'వామ్మో'

రంగుల రాట్నం

# గొర్రె



జిమ్మి కోనేటిరావు

గొర్రెని తెలియని వ్యక్తి ఉండడు కదా? కాని మనకు కనబడే విధంగా మచ్చిక పొందిన గొర్రెలు కాక కొండప్రాంతాలలో వన్యజీవనాన్ని గడుపుతున్న గొర్రెలు యూరపులోను, అమెరికాలోను, ఆసియా ఉత్తర ప్రాంతాలలోనూ ఉన్నాయి. అమెరికా కొండ గొర్రెల కొమ్ములు చాల బలంగా ఉంటాయి. చక్కని వంపు తిరిగి వెడల్పుగా అడ్డు గీరలు కలిగి ఉంటాయి. అమెరికా అడవి గొర్రెల్ని "బిగ్‌హార్న్" అని అందుకే అంటారు. పంజాబు ప్రాంతాల్లో ఉండే ఆసియా గొర్రెని 'యూరియల్' అని, యూరపులో దాన్ని 'మామేఫ్లాన్' అని అంటారు మంగోలియాలోని 'అర్గాలీ' అనే అడవి గొర్రె పెద్దది. సుమారు గాడిద సైజులో ఉంటుంది. ప్రపంచంలో అడవి గొర్రెలు ఇంకా చాల రకాలున్నాయి.

అడవి గొర్రెలు ముఖ్యంగా అర్గాలీ, బిగ్‌హార్న్ వంటివి కొండల మీద జీవితానికి బాగా అలవాటు పడి ఉన్నాయి. అంత పెద్ద గొర్రెలు కూడా ప్రమాదకరమైన కొండ చరియల మీద ఎక్కడం, దిగడం చాల సునాయాసంగా ఎంతో ప్రజ్ఞతో చేస్తాయి. కొండల మీద వీటి సంచారం చూడడమే ఒక అనుభవం అంటారు. మానవుడు, దీని మాంసం రుచి అని, కొమ్ములు ప్రదర్శనకు ఉపయోగపడతాయని వీటిని నాశనం చేస్తున్నాడు. వీటి పిల్లలు తోడేళ్ళు మొదలైన వన్యమృగాలకు, గ్రద్దలకు ఎర అయి కూడా వాటి జాతి నాశనం అవుతోంది.

కొన్ని లక్షణాలలో తేడా కనబడినప్పటికి, గొర్రెకి, మేకకి మధ్య ఖచ్చితమైన విభజన గీత గియ్యలేము. వాటిలక్షణాలు కలుస్తూ వస్తాయి. ముఖ్యంగా గమనించవలసినది తేడాలు ఏమంటే కొన్ని మేక వర్గాలలో ఉన్నట్టు గొర్రెలకి గెడ్డాలుండవు. గొర్రెలు గడ్డి మాత్రం మేస్తాయి. మేకలు లక్షరకాల చెట్ల ఆకుల్ని ముళ్ళ చెట్లని కూడా తిని మొక్కలని నాశనం చేస్తాయి. మేక పాలు శ్రేష్ఠం, అంటారు. అది నిజంగా "పేదవాడి ఆవు" మొగ మేకలకి వాసన ఉంటుంది. పొట్టేళ్ళకు ఉండదు.

గొర్రె తోక సాధారణంగా పొట్టి. ఎదిగ దేహం కూడా [సామెత చెప్పినట్లు] శరీరం మీద వెంట్రుకల బొచ్చు ఉంటుంది. దాని లోపం మెత్తని ఉన్ని ఎదుగుతుంది.

మానవుడు అనాది నుంచి గొర్రెని పెంచుతున్నట్టు ఆధారాలున్నాయి. జంతు బలికి కూడా పాపం!! గొర్రె ఎంతో ముఖ్య పాత్ర వహించింది వహిస్తుంది

పెంపుడు గొర్రెలని మనం సాధారణంగా చూసేవి ఏటితో కూడా [మక్కలలో మాదిరిగా] చాలా రకాల బ్రీడులున్నాయి అవి ఇచ్చే ఉన్ని, పాలు, మాంసం మొదలైన లక్షణాలలో వాటికి తేడా ఉంది "మెరినో", అమెరికా, ఆస్ట్రేలియా, రష్యాలలో చాల పెంపొందింది. ఇది ఉన్నికు ప్రసిద్ధి. అసలు మొదట ఇది స్పెయినుతో ఏర్పడిన బ్రీడు. ఆస్ట్రేలియా గొర్రెల పెంపకానికి చాల ప్రసిద్ధి వహించింది. ప్రపంచంలో సుమారు 30 పాళ్ళు ఆస్ట్రేలియా నుంచే ఉన్ని, వస్తుంది.

## ఇదీ లోకం

అతని గుండె తెగినంత పనయింది.

ఆ మధ్య అమ్మకి అనారోగ్యంగా వుండటంతో మందులకీ, దానికి డబ్బు కావలసి వస్తే, ఒక సంవత్సరం, ప్రతినెలా బేంక్‌లో డబ్బు వేయటం మాని, ఆ పాతిక కూడా, వాళ్ళకే పంపాడు తను. కాని తనదృష్టం కొద్దీ, ఆ సంవత్సరం కంపెనీకి బాగా లాభాలు రావటంతో, ఒకనెలజీతం బోనస్‌గా ఇచ్చారు. ఆ మూడువందలు బేంక్‌లో వేసి, ఈ సంవత్సరం వెయ్యి లేకపోయిన మొత్తాన్ని పూడ్చగలిగాడు.

అతని చూపు మళ్ళీ చీరమీద పడింది. మూడువందల డెబ్బయ్‌ఐదు. అంటే ఆపైన మరో మూడు నెలలు కూడబెట్టిన మొత్తమన్న మాట.

'ఏదీటి బావుందో లేదో చూడమంటే, అలా పట్టుకు కూర్చున్నావ్. బాగోలేకపోతే చెప్పేయ్' వందన అంది.

'చాలా బావుంది వందన. నీకు మరీ బావుంటుంది. ఇదే తీసుకో.'

'ఆ చీర ఇంకా బావుందికదూ.' కొద్ది దూరంలో మరోకామె తీసుకుంటున్న చీర చూపిస్తూ అంది వందన.

'అవును భలే బావుంది.'

'అది ఆరువందలు.' షాపతను అన్నాడు.

'ఆరువందలే!' వినోద్‌గుండె పగిలినంత పనయింది. వెంటనే చూపటు నుంచి మరల్చుకున్నాడు. కాని ఆ, ఆరువందల చీర ఎంచుకుంటున్నామెకి, ఆ చీర కొనిస్తున్న వ్యక్తే తనపర్సు కొట్టేసిందని, అతనికి తెలిస్తే, అతన్ని అక్కడికక్కడ చంపి పాతేసేవాడేమో. అతను మానవుడు దానవుడిగా మారే సందర్భాలు వుంటయ్ కొన్ని. వాళ్ళు షాపు బయటకు వస్తున్నప్పుడు, ఆరువందల చీర కొనుక్కున్నామె, అతనూ పెద్దగా ఏదో చెప్పుకుంటూ, హాయిగా నవ్వుకుంటూ వినోద్ ప్రక్కనుంచి వెళ్ళిపోయారు.

అనంతరం ఎట్టి బ్లౌజుపీసెస్ ఉండే షాపులో ఆరుచీరలకీ సరిపడ్డ జాకెట్లు తీసుకుంటె అక్కడో ఏభై రూపాయలు అయినయ్. రెండునెలలు అలిభారంగా గడిస్తే తను ఏభై రూపాయలు బేంక్‌లో వెయ్యగలడు. బిరాగ్గా వెంట్రుకలు పైకి నెట్టుకుంటూ అనుకున్నాడతను.

తరువాత ఒక ఫేన్సీషాపులో కెళ్ళి, ఎనభై రూపాయలకి ఏవేవో మేకప్‌సామగ్రి కొనింది వందన.

'యింట్లో అందరికీ బట్టలు చిరిగిపోయినయ్. ఒక డెబ్బయ్‌ఐదు రూపాయలు పంపన్నయ్యా, పండక్కి అందరం బట్టలు కొనుక్కుంటాం' పోయిన నెల చెల్లెలు వ్రాసిన ఉత్తరం జ్ఞాపకంవచ్చిందతనికి.

చెల్లి నీవంత ఇదిగా అడిగినా, బేంక్‌లో మూడునెలలు కూడేసిన డబ్బు తీయటం ఇష్టంలేక నీకేంవాబూ వ్రాయలేదీ పిసినారి అన్నయ్య. డెబ్బయ్ ఐదు రూపాయిలతో, ఆరుగురు బట్టలు కొనుక్కుందామని, ఆశపడ్డారంటే, బట్టలకి మీరెంత ఇబ్బంది పడుతున్నారో ఊహించుకో లేకపోయిన మూర్ఖుడమ్మా ఈ అన్నయ్య. మిమ్మల్ని ఉసూరు పెట్టినందుకు నేడు నాకు మంచి శాస్తిలయింది తల్లీ.' బాధతో కుంగిపోతూ నిట్టూర్చాడు.


వెయ్యిలో మిగిలింది ఇంకా నలభయ్ ఐదు రూపాయలే, మరో షాపులో అడుగు పెడుతుండగా అతనిమనసు మూలిగింది. అనంతరం, చెప్పులకీ, ఫేన్సీ జువలరీకి, హేండ్‌బేగ్స్‌కి, కూలింగ్‌గ్లాసెస్‌కి, ఒక అరడజను మేగ్జైన్స్‌కి ఒక నూట ముప్పయ్‌దాకా ఖర్చయితే, ఆమె పర్సులో ముందే వున్న మరో వందరూపాయిల నోటు కూడా మార్చాల్సి వచ్చింది.

'అబ్బ అన్నీ కొనగలిగాను.' కారు పోతుండగా, హాయిగా వెనక్కి జారగిల పడుతూ, లిస్టు చూసుకొని తృప్తిగా నిట్టూర్చింది వందన.

'ఆడవాళ్ళ షాపింగంటే కొనేది కొద్దయినా, ఒకరోజంతా అయినా సరిపోదని నా ఉద్దేశం. కాని నీవు రెండు గంటల్లోనే వెయ్యిరూపాయలపైన ఎనభై ఐదు రూపాయల సామగ్రి కొనేసావ్' వినోద్ అన్నాడు. తన పర్సు కొట్టేసినతను కూడా, ఆసరికి వెయ్యిరూపాయలు ఖర్చుపెట్టేసాడని అతనికి తెలియదు.

'ఆ అటువంటి నాన్పుడు బేరాలంటే నాకు చిరాకు. దానికేంగాని, దారిలో ఎక్కడన్నా కారాపి, కాఫీ తాగుదాం. భలే అలసటగా వుంది.' అంది.

కాఫీ అనేసరికి, అతనికి తను అన్నం తినలేదనే విషయం గుర్తుకొచ్చింది. 'తనింతసేపు గుర్తించలేదుగాని, భలే



ఆకలేమ్వుంది. చాలా నీరసంగా కూడా వుంది. హోటల్‌కి వెళ్ళి ఏదన్నా తింటే బావుంటుంది. కాని తనదగ్గర డబ్బు ల్లేవు. తనకన్నా ముందు వందనే బిల్లు చెల్లించటానికి ప్రయత్నిస్తుంది తనకి తెలుసు. కాని తను మగవాడయ్యుండి, ఆమెచేత డబ్బు లిప్పించటంకన్నా అభి మాన హీనమయిన పనివుందా.' అని మన సులో అనుకుంటూ 'వద్దు వందన నాకు భళే తలనొప్పిగా వుంది. వో గంటసేపు కాళ్ళుచాచుకొని పడుకోవాలని వుంది. నన్ను నా రూమ్‌దగ్గర డ్రాప్‌చేసా వంటే నీకెంతయినా పుణ్యం వుంటుంది.' అతను వద్దనుకున్నా స్వరంలో దీనత్వం స్పష్టపడింది.

చటుక్కున అతని వళ్ళు పట్టి చూసింది వందన. 'అరే జ్వరంగా కూడా వుందే.' కంగారు పడింది. 'గొప్పస్నేహితు డివే దొరికావ్. జ్వరంగావుంటే కూడా రమ్మన్నాను ఏమిటి.' నొచ్చుకుంటూ పన్నగా చివాట్లు పెట్టింది.

'ఏమిటి జ్వరం వచ్చిందా' తనవళ్ళు వేడిగా వుండటం అప్పుడే గమనించా డతను. 'అరే ఇప్పుడే వచ్చినట్లుంది వందనా. బయల్దేరినప్పుడు లేదు.' అన్నాడు.

కాని వాడిపోయి వున్న అతని వదనం చూసి, అతను చాలా నీరసంగా వున్నా డని, గుర్తించగలిగింది. కారు అతని రూముముందు ఆగింది. అతను ఫరవా లేదు; నేను బాగానే వున్నానని అంటున్నా కూడా వినిపించుకోకుండా, వందనకూడా దిగి, డ్రైవర్‌చేత హోటల్‌నుంచి కాఫీ, ఏస్ప్రో తెప్పించి, అతనిచేత బలవంతంగా మింగించింది. ఒక అరగంట అనంతరం అతనికి కొద్దిగ శక్తి వచ్చి, లేచి కూర్చు న్నాడు.

'ఎలా వుంది' ఆదుర్దాగా అడిగింది.

'బావుంది. కొంచెం దానికి నీ వనవ సరంగా బాధపడుతున్నావ్.'

'జ్వరం గురించి కాదు వినోద్, నీవు మధ్యాహ్నం, మాయింటికి, వచ్చినప్పటి నుంచీ, ఎలాగెలాగో వున్నావ్. ఎండలోపడి రావటంవలన, అలాగున్నావేమో అను కున్నాను. కాని బజారులోకూడా, ఏదో పరధ్యానంగా, దేనికోసమో విపరీతంగా ఊహిస్తున్నావేమో అనుకున్నాను. కాని షాపింగయేసరికి, అర్ధాంతరంగా ఈ జ్వరం చూస్తే నిజంగా ఏదో వుందనిపిస్తుంది. చెప్పు వినోద్, నీకొచ్చిన కష్టమేమిటి నేను విన తగనా. అలా అయితే చెప్పు మళ్ళీ అడగను.'

'అంత మాటనకు వందన' బాధపడ్డాడా మాటకి.

'ఏమిటో చెప్పు మరి. నేను చెయ్యగల సాయమేమన్నా వుంటే, తప్పక చేస్తాను.'

'ఏమి చెప్పేది.'

'ఏవుందో అదే చెప్పు.'

'ఏమీ లేందే అసలు,'

'నీవు అబద్ధాలకోరు వెప్పడయావో నాకు తెలియదు.'

'ఎప్పుడయినా, అయానని ఇప్పుడు తెలుసుకున్నావుగా.' ప్రయత్నపూర్వకంగా నవ్వుతూ అన్నాడు.

'నేని ఊరు అర్ధాంతరంగా వచ్చానంటే, ఊరు చూద్దామన్న ఆశకన్నా, నిన్ను చూద్దా మన్న ఆశతోనే సగం వచ్చాను. ఇన్ని రోజులూ ఎంతో సంతోషంగా నాకన్నీ చూపించావ్. చివరకి నేను వెళ్లిపోయే ముందు నీవిలా అవటం నాకు చాలా బాధగా వుంది. హాయిగా గుండెలనిండా నవ్వే నీవిలా విడుమ్నట్లు నవ్వుతుండగా కూడా చూస్తాననుకోలేదు.'

'వందన నీవనవసరంగా బాధపడు తున్నావ్. నీవనుకుంటున్నట్లు, ఇందుకు పెద్ద కారణాలేమి లేవు. మనిషన్నాక అనా రోగ్యం కలగదా ఏమిటి. ఇంత సడన్‌గా ఎలా వచ్చిందంటావ్, ఇన్నాళ్ళు రోజూ అవిరామంగా అక్కడికీ, ఇక్కడికీ తిరగటం వలన అయుండవచ్చు.'


'మూర్ఖురాల్ని నీ ఆరోగ్యం సంగతి కూడా ఆలోచించకుండా విశ్రాంతి లేకుండా తిప్పాను.'

'అదేమీ లేదు వందన' కంగారుగా అన్నాడు. 'ముందునుంచే బావో లేదు. ఈ తిరగటంలో మరి కాస్త ఇదయిందంతే.' తేల్చేసాడు.

ఆమె అతని వ్యధకి కారణం తెలుసు కోవాలని, ఎంతో ప్రయత్నించిందిగాని లాభం లేకపోయింది. చివరకి అతను వద్దం టున్నా రాత్రి తినటానికి బ్రెడ్, కాఫీ తెప్పించి, మళ్ళీ తెల్లవారే వస్తానని చెప్పి శలవు తీసుకొని వెళ్ళిపోయింది.

ఆ మరుసటిరోజు, ప్రయాణానికి సిద్ధ మైన వందన, స్టేషన్‌కెళుతూ, దారిలో

(64వ పేజీ చూడండి



పండిత డి. గోపాలాచార్యులవారి
**బాలప్రాశ**
బిడ్డలకు
రుచికరమైన టానిక్కు
1898నుండి ప్రసిద్ధిగాంచినది
**ఆయుర్వేదాశ్రమం**
ప్రైవేట్ లిమిటెడ్
100 జి. ఎన్. రోడ్ మదరాసు 17

వాచు దాలులులుట్రాన్సిస్టరు
STANDARD-70
PRICE 165/-

GUARANTEED
వాయిదాలలోట్రాన్సిస్టరు 3 బాండ్ల ఆలివర్ల
వాచ్ బుక్ ట్రాన్సిస్టర్ ధర రూ 165 వెలపలడు 57/-బాపు
న వాయిదాలలో అన్నిప్రాంతములకు పంపగలము
AMBA AGENCIES( 5 ) MODEL TOWN, DELHI-9

ఉచితం ! ఉచితం ! !
**తెల్ల మచ్చలు**
మా ఔషధముతో ఏ రకం మచ్చల రంగు గాని యెటువంటి 3 దినములలో మారి, అటుపైన పూర్తిగా మామూలు చర్మం రంగుకు మారపోవును. ప్రచారంకొరకు ఒక సీసా మందు ఉచితంగా యిస్తున్నాము. వెంటనే వ్రాయండి: 25
TAJ PHARMACY
P. O. Katrisarai (Gaya)

శ్రీ లక్ష్మి విజ్ఞాన పజిల్
మచిలీపట్నం — 2.
**సవరణ**
తేది 19—6—70 ఆంధ్ర సచిత్రవారపత్రిక 15వ పేజీలోని ప్రకటనయందు చావల్ క్విజ్ నెం. 1 ఫలితాలలోని 2వ ఫలితము 'విరాగి' అని ప్రకటింపబడినదానికి బదులుగా "కరుణా" అని సవరించి చదువుకోవలెను.

# ఇదీ లోకం

(47వ పేజీ తరువాయి)

వినోద్ రూమ్ దగ్గర ఆగింది

అతనికి జ్వరం తగ్గకపోగా మరికాస్త ఎక్కువయి నీరసంగా అలాగే పడుకొని వున్నాడు.

'వినోద్' త్వరగా వెళ్లి మంచం పక్కన కూర్చుంది. 'ఎలా వుంది' నుదురుమీద చెయ్యి వేస్తూ అంది.

'వో...వందన, నీ వెళ్లిపోతున్నావు కదూ, మర్చిపోయాను' అతను ఒక్క వుదుటున లేచి కూర్చున్నాడు.

'నీకు చాలా జ్వరంగా వుంది. నీవు లెగవకు. పడుకో. నన్నిప్పుడు చూసావుగా. స్టేషన్‌కి అంకుల్ వస్తున్నారు. వెళ్లగానే ఉత్తరం వ్రాస్తాను. పడుకో వినోద్' ఒకరోజులోనే పీక్కుపోయిన మొఖంతో, లోతుకు పోయిన కళ్లతో పెద్ద జబ్బు పడ్డవాడిలా వున్న అతన్ని చూస్తే, ఆమెకి కళ్లల్లో నీళ్లు తిరిగాయి. 'నిన్నిటువంటి పరిస్థితిలో వదిలేసి వెళ్లాలంటే నాకు కష్టంగా వుంది వినోద్' మెల్లగా అంది.

కాని ఆమె మాటలు వినిపించుకోకుండా లేచి త్వరగా తనూ బయల్దేరాడు. స్టేషనుకి వెళ్లేసరికి రైలు వచ్చింది. ఎక్కి సామాను సర్దుకొని, వినోద్ దెస చూసింది వందన.

'ఆఖరిసారిగా అడుగుతున్నాను. నిన్ను చూస్తుంటే ఏదో అయిందనిపిస్తుంది. అదేవిటో నన్ను తెలుసుకోనియ్ వినోద్' అంది.

'ఏవీ లేదు వందన.' పేలవంగా నవ్వాడతను. 'నాకు తెలుసు నీకు చెబితే మీ అంకుల్‌ని అడిగి, ఈ క్షణానే, నా పేరున వెయ్యి రూపాయలకి చెక్ ఇస్తావు కాని, అవి నేనెలా తీసుకోను. అభిమానంతో అతని మనసు మూలిగింది.

'పోనీ ఉత్తరంలో రాస్తావా.'

'ఏవీ లేందే, ఏవి రాయను' రైలు కదిలింది.

అతనికి ఒక్కసారిగా రైలు క్రింద బుర్ర పెట్టాలన్నంత విరక్తి కలిగింది. కాని ఎలాగో నిగ్రహించుకున్నాడు.

నిన్న అరువందలరూపాయల చీర కొన్న పెద్దమనిషి, ఐదువందల చిల్లర మరో కొత్త పర్స్‌ని ఖరీదైన జేబులో అదిమిపట్టి బిజీగా ముందునుంచే వెళ్లిపోయాడు, సం... నవ్వుకుంటూ.

క్రమంగా వందన దూరమవుతు వినోద్ హృదయం బాధతో మెలి సాగింది. తను మళ్లీ వెయ్యి రూపాయలు కూడబెట్టేదెప్పుడు, చెల్లెలి పెళ్లి చేసేదెప్పుడు? ఎందుకో ఆ క్షణంలో ఆ విషయం ఆమెకు చెప్పాలనిపించి చెబితే వెళ్లగానే ఊరునుంచి డబ్బు పంపిస్తుందనే ఆలోచనతో గట్టిగా చెప్పబోయాడు. కాని స్వరం పెగ... అతని కళ్లల్లో నీళ్లు నిండాయి. చెంపలమీదకి జారేసరికి వందన అదృశ్యమయింది. స్నేహితప్పి... అతని వందనఅంకుల్ పట్టుకు...

# పుస్తకాలు

## కళాజ్యోతి

పద్మశ్రీ యన్. టి. రామారావు అభినందన సంచిక. సి. సుదర్శనం సంపాదకత్వంలో వెలువడి ఈ సంచికలో యన్. టి. రామారావు జీవిత వి... షాలు పలువురి రచనలు వున్నాయి. సుదర్శన పబ్లికేషన్స్, 6—116 నెహ్రూబజార్, మదనపల్లె

* * *

'సూవెనీర్, సెకెండ్ ఆనివర్సరీ'—గోపీచంద్ ఆర్ట్స్. హైదరాబాదు.

ఇది కీ. శే. గోపీచంద్ మీద ఎందరో ప్రముఖులు రాసిన వ్యాసాల కూర్పు.

## గోటేటి ఫిలిం డైరీ

తారల చిరునామాలు సినిమా పరిశ్రమకు సంబంధించిన పూర్తి వివరాలతో ముచ్చటగా ముద్రించిన గోటేటి సినిమాడైరీ వెలువడింది. 216 పేజీలు, వెల రెండున్నర రూపాయలు. సంకలనం : గోటేటి శ్రీరామారావు. వెంకటసాయీ నిలయం, సి—2907వ వీధి, అశోక్ నగర్, మద్రాసు—33.

## జమీన్ రైతు

జమీన్‌రైతు సాధారణ ఉగాది ప్రత్యేక సంచిక ప్రముఖ రచయితల వ్యాసాలు, కథలు, గేయాలు మొదలైన వాటితో ప్రత్యేకంగా రూపొందింది. 120 పేజీలు వెల రూపాయి. సం. శ్రీ నెల్లూరి శ్రీరామమూర్తి, 170, వరపు వారి వీధి, నెల్లూరు.

Printed and Published by S. Nageswara Rao at the Andhra Patrika Press; 6 & 7 Thambu Chetty Street, Madras-1. Chief Editor: S. Sambhu Prasad.